


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510








Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 286 | పేజీలు - 08 | వెల - 05/- | సోమవారం 12-10-2026




## చెన్నైలో కొత్త మెట్రోకు పచ్చజెండా!

- చెన్నై మెట్రో ఫేజ్ 2లో కీలకమైన పూనమల్లి-వడపళని మార్గం ప్రారంభం
- జెండా ఊపి రైలును ప్రారంభించి ప్రధాని మోదీ, సీఎం విజయ్
- కొత్త మెట్రో రైలులో కలిసి ప్రయాణించిన ఇరువురు నేతలు
- సుమారు రూ.4,900 కోట్ల వ్యయంతో 15 కిలోమీటర్ల మేర ఈ మార్గం నిర్మాణం

చెన్నై మహానగరంలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక ముందడుగు పడింది.

మిగతాది 2లో

# విజయవాడ ఉత్సవాలను గ్రాండ్ సక్సెస్ చేయాలి: సీఎం

ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని సీఎం ఆదేశం

- దసరా సామాన్యుల పండుగలా జరగాలి, వీఐపీలదిగా కాదని స్పష్టం
- అక్టోబర్ 13 నుంచి జాతీయ స్థాయి సరస్ మేళాకు పకడ్బందీ ఏర్పాట్లు
- విజయవాడ ఉత్సవ్ 2.0తో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలని సూచన
- రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులతో సీఎం సమీక్ష



సామాన్యుల దసరా

విజయవాడలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు, త్వరలో ప్రారంభం కానున్న జాతీయ స్థాయి సరస్ మేళా, విజయవాడ ఉత్సవ్ 2.0లను అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ భారీ కార్యక్రమాల విజయానికి దేవాదాయ, పర్యాటక శాఖలతో పాటు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రులు, ఉన్నతాధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. దసరా ఉత్సవాలు సామాన్యుల పండుగలా జరగాలని, వీఐపీల కోసం కాదని సీఎం స్పష్టం చేశారు. "ఇంద్రకీలాద్రి ఉత్సవాలు సామాన్యుల దసరాగా ఉండాలి, వీఐపీల దసరాగా కాదు. దీనికి అన్ని వర్గాలు సహకరించాలి" అని ఆయన అన్నారు.

మిగతాది 2లో

## ఏపీ పాలనపై చిరంజీవి ప్రశంసలు!

తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించిన చిరంజీవి

- ఏపీ ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించిన మెగాస్టార్
- రాష్ట్రంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయని వ్యాఖ్య
- పవన్ నేతృత్వంలోని పంచాయతీరాజ్ శాఖకు దేశంలో మొదటి ర్యాంక్ వచ్చిందని వెల్లడి
- ప్రజలకు ఇలాగే మంచి జరగాలని ఆకాంక్ష



మెగాస్టార్ చిరంజీవి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి కనిపిస్తోందని ఆయన కితాబిచ్చారు. తూర్పు గోదావరి జిల్లా, కపిలేశ్వరపురం పర్యటన సందర్భంగా ఆయన స్థానికులతో ముచ్చటించారు. ఈ క్రమంలో ఏపీలో పాలన గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చాలా కాలం తర్వాత రాష్ట్రానికి వచ్చానని, ఇక్కడ పాలన ఎలా ఉందని ప్రజలను అడిగి తెలుసుకున్నానని చిరంజీవి చెప్పారు. రాష్ట్రంలో ఎన్నో మంచి మార్పులు వచ్చాయని ప్రజలు తనకు చెప్పినట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలో అన్ని రంగాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

మిగతాది 2లో

## రూ.1,944.43 కోట్ల నిధుల విడుదల

# కనిపించదా జగన్?

- అధికారిక లెక్కలను దాచిపెట్టి కూటమి ప్రభుత్వంపై జగన్ , సాక్షి విషప్రచారం

- 1,50,747 మంది రైతుల నుంచి 2,84,045.60 మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తుల కొనుగోళ్లు
- ఆగస్టు 17నే ఖరీఫ్ కొనుగోళ్ల ప్రతిపాదన.. సెప్టెంబరు 23న కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ లేఖ
- సకాలంలో చెల్లింపుల కోసం 15 శాతం రివాల్వింగ్ ఫండ్, రూ.300 కోట్ల ఆర్థిక సహాయం ప్రతిపాదన



అక్టోబర్ 11, 2026: రైతులకు మద్దతుగా చేపట్టిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లను, వాటికి విడుదలైన నిధులను దాచిపెట్టి కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేయడం జగన్ కు , ఆయన మానస పుత్రిక సాక్షికి అలవాటుగా మారిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలను విస్మరించి, జగన్, వైసీపీ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కొనుగోళ్ల లెక్కలు ఉన్నాయి.. నిధుల విడుదల వివరాలు ఉన్నాయి.. కేంద్రానికి పంపిన ప్రతిపాదనల తేదీలు ఉన్నాయి.



# ఎమర్జెన్సీ గురించి రాహుల్ ముందు నేర్చుకోవాలి!

- ఇప్పుడున్నది ఎమర్జెన్సీ కాదు, ముందు జాగ్రత్త చర్యలేనన్న కిషన్ రెడ్డి
- ప్రజాస్వామ్యంపై పాఠాలు చెప్పే అర్హత కాంగ్రెస్‌కు లేదని విమర్శ
- తెలంగాణకు వచ్చి చూడాలంటూ రాహుల్ గాంధీకి సవాల్
- బీజేపీ కార్యక్రమాలను రేవంత్ సర్కార్ అడ్డుకుంటోందని ఆరోపణ
- దేశంలో అశాంతికి కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని వ్యాఖ్య

నిజమైన ఎమర్జెన్సీ అంటే ఏమిటో, ఆ సమయంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డారో రాహుల్ గాంధీ ముందుగా తెలుసుకోవాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హితవు పలికారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని

# ఓట్ల చోరీ ఆపాలి.. సుప్రీంకోర్టుకు ఇండియా మార్చ్!

- ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టుకు ఫిర్యాదు చేయనున్న విపక్షాలు
- సోమవారం సుప్రీంకోర్టుకు మార్చ్ నిర్వహించాలని రాహుల్ గాంధీ పిలుపు
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్
- సీజేఐ అపాయింట్‌మెంట్ కోరుతూ లేఖ రాసినట్లు తెలిపిన ఖర్గే
- శాంతియుత నిరసనకారులపై దాడులు జరిగాయని రాహుల్ ఆరోపణ



ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని, 'ఓట్ల చోరీ' జరుగుతోందని ఆరోపిస్తున్న ప్రతిపక్షాలు తమ పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేశాయి. ఈ అంశాలపై భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) దృష్టికి తీసుకెళ్లేందుకు సోమవారం సుప్రీంకోర్టుకు మార్చ్ నిర్వహించనున్నట్లు ప్రకటించాయి. ఈ మార్చ్‌లో ప్రజలందరూ పాల్గొనాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. "ఓట్ల చోరీకి ముగింపు పలకాలని, ఎలక్టోరల్ రోల్స్, ఈవీఎంలకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని, అలాగే ప్రధాన ఎన్నికల కమిషనర్

మిగతాది 2లో

## మోదీ, షా ఆదేశాలతోనే ఈసీ: సీజేపీ విమర్శ

- సీఈసీకి వ్యతిరేక నిరసనను ప్రభుత్వం తమపైకి మళ్లించుకుంటోందని సీజేపీ ఆరోపణ
- గత 72 గంటల్లో దేశంలో ఎమర్జెన్సీని మించిన అరాచకం చూశామన్న అశుతోష్ రంకా
- మోదీ, అమిత్ షా ఆదేశాలతోనే ఎన్నికల సంఘం పనిచేస్తోందని విమర్శ
- సీజేపీ వ్యవస్థాపకుడి కుటుంబ విషాదంలో ఢిల్లీ పోలీసుల తీరు అమానుషమని వ్యాఖ్య
- తమ పోరాటానికి మద్దతిచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు



ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తాము చేస్తున్న శాంతియుత నిరసనలను

# మీ రాకతో మా గ్రామానికి పండుగ వచ్చింది

- మాటా మంతి కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రివర్యులతో గిరిజన గ్రామాల ప్రజలు



- మీరు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం క్షేమంగా ఉంటుంది
- బాట బాగాలేనప్పుడు మా ఊరికి ఆటోలు, అంబులెన్సులు లేవు
- మీ రాక మా గ్రామాల అభివృద్ధికి అతిపెద్ద ముందడుగు

- సమస్యలు వివరించిన వెంటనే పరిష్కరించేందుకు పవన్ కళ్యాణ్ భరోసా

'మీరు రాక ముందు అడవి మధ్యన ఉండే మా బతుకుల్లో వెలుగులు లేవు.. మీరు రాక ముందు మా గ్రామాలకు రోడ్లు లేవు.. అంబులెన్సులు, ఆటోలు లేవు.. మీ రాకతో మా గ్రామాలకు పండుగ వచ్చింది. మీరు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం క్షేమంగా ఉంటుంది. ముఖ్యంగా మా గిరిజన గ్రామాలు మరింత క్షేమంగా ఉంటాయం'టూ రాకోట గ్రామంలో జరిగిన మన ఊరు మాటా మంతి కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు తమ సమస్యలు చెప్పుకొన్నారు. ఉప ముఖ్యమంత్రివర్యుల రాక తమ గ్రామాల అభివృద్ధికి అతిపెద్ద ముందడుగని అభిప్రాయపడ్డారు.

**-మా రియల్ లైఫ్ హీరో మీరు : శ్రీమతి కుర్ల కృష్ణవేణి, రాకోట**

శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించక ముందు రోడ్లు లేక చాలా ఇబ్బందులు పడ్డాం. మీరు మా సమస్యలు గుర్తించి పరిష్కరించారు. మీరు మా రియల్ లైఫ్ హీరో సర్. మీ రాక మాకు జీవితాంతం గుర్తుంటుంది. ౨ చీమగండి, కాకవాడ మధ్య రోడ్డుకు మరమ్మతులు చేయించండి : శ్రీమతి గంగాభవాని, వేములకొండ గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు మా గ్రామానికి రావడం మా అదృష్టం. మా గ్రామానికి వెళ్లే మార్గంలో రోడ్డు పాడయ్యింది.

మిగతాది 2లో

# హైదరాబాద్ డ్రగ్స్‌కు మూలం గోవానే: రేవంత్ సంచలన ఆరోపణ

- సీఎం ప్రమోద్ సావంత్ లక్ష్యంగా ఆరోపణలు
- ఆయన ప్రమోద్ సావంత్ కాదు, ప్రాపర్టీ సావంత్ అని విమర్శ
- హైదరాబాద్‌లో పట్టుబడిన డ్రగ్స్‌కు మూలం గోవానేనని ఆరోపణ
- భూములను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని మండిపాటు

గోవాను కాపాడుకోవడానికి కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పిలుపు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గోవాలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గోవాను డ్రగ్స్‌కు అడ్డాగా మార్చారని, ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కాదు, భూములు కబ్జా చేస్తున్న 'ప్రాపర్టీ సావంత్' అని ఆయన పదునైన విమర్శలు చేశారు. గోవాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'గోయ్ రాఖోన్న్' (సేవ్ గోవా) యాత్రలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ పాలనలో గోవా యువత నిరుద్యోగంతో నిరాశకు లోనవుతున్నారని, ప్రమాదకరమైన మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. "హైదరాబాద్‌లో పట్టుబడుతున్న డ్రగ్స్‌కు మూలాలు గోవాలోనే ఉన్నాయి.

మిగతాది 2లో

# బీసీ ల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

**డాక్టర్ మాచాని సోమనాథ్,**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 10 రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మాచాని సోమనాథ్ స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని తన స్వగృహంలో పత్రికా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ బిసి ల అభ్యునతే తెలుగుదేశం పార్టీ లక్ష్యం, సామాజిక న్యాయమే టిడిపి పార్టీ ఆకాంక్ష అని అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరపున బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించే నిర్ణయాన్ని ప్రకటించినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ కి ఎమ్మిగనూరు నియోజకవర్గం బీసీ ల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలని, వెనుకబడిన వర్గాలకు మరిన్ని అవకాశాలు లభించాలని ఆకాంక్షించే ప్రతి ఒక్కరికీ కూటమి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రాధాన్యత కలిగిన అంశం అని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారని, బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు లు వెన్నుముక అని పేర్కొన్నారు. ఇది మింగుడు పడక ప్రతిపక్ష నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ పార్టీపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీల టిడిపి ఆకాంక్ష బీసీల రాజకీయ ప్రాతినిధ్యం టిడిపి లక్ష్యం సమాన అవకాశాల సాధన తెలుగుదేశం పార్టీ సంకల్పం అని డా మాచాని సోమనాథ్ పేర్కొన్నారు.

# నవధాన్యాలు .. సాగు... రైతులకు ఎంతో మేలు.

**-పశు గ్రాసం కొరత ఉండదు.. పట్టుబాల హనుమంత రెడ్డి, మండల పకృతి వ్యవసాయ అధికారి.**



పల్లె వెలుగు నెల్లూరు జిల్లా మాంబేడు. రైతులు నవధాన్యాలు పంట పొలాలలో అంతర్ పంటగా సాగు చేస్తే పశుగ్రాసం కొరత తీరుతుంది. భూసారం తిరిగి, పంటకు ఎంతో మేలు చేస్తుందని ఆయన తెలిపారు. ఆదివారం మాంబేడు గ్రామంలో రైతులతో మాట్లాడారు. మామిడి కొబ్బరి పంటలో అంతర్పంటగా ఎలా వేయాలో అవగాహన కల్పించారు. కనుగొన్న రెడ్డి రైతు పొలంలో నవధాన్యాలను విత్తరు రైతులతో మాట్లాడి పకృతి వ్యవసాయాన్ని పెంచేటందుకు సహకరించాలని కోరారు. (నవధాన్యాలు). పి ఎం డి ఎస్ వేయడం వలన. భూమిలోని సూక్ష్మజీవులు పెరిగి భూమి బాగా గుల్లబారి పంట వేపుగా పెరిగేటందుకు దోహదపడుతుందని అన్నారు. భూమిలో నత్రజని శాతం పెరుగుతుందన్నారు. ప్రధాన పంటకు మేలు చేస్తుందని చెప్పారు. పంటలో వచ్చే తెగుళ్లను సాధ్యమైనంతవరకు అరికట్టేందుకు దోహదం చేస్తుందని తెలియజేశారు. మామిడి పంటలో ప్రస్తుత నేపథ్యంలో బెట్టను తట్టుకునేటందుకు తల్లి ల కాపాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నాచురల్ ఫార్మింగ్ , ఆర్ వై ఎస్ ఎస్ రైతు సాధికార సంస్థ అధికారి జిల్లా అధికారి శివశంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని మండలంలో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లు సిరిపిరెడ్డి పుష్ప , చండీగ రేష్మ , రైతులు పాల్గొన్నారు.ర

# నేడు జిల్లా వ్యాప్తంగా

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక .

- ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారమే లక్ష్యం.
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు ఈ నెల 12వ తేదీ సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్, మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో ఉదయం 10 గంటల నుంచి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వినతులను పరిశీలించి, నిబంధనల మేరకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఎవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చని, అర్జీల పరిష్కార స్థితిని టోల్‌ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. ముందుగా మండల, రెవెన్యూ డివిజన్ లేదా మున్సిపల్ స్థాయిలో సమస్యలను పరిష్కరించుకోవాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలను జిల్లా స్థాయి పి జి ఆర్ ఎస్ లో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించాలని ఆదేశించారు.

# ఆడపిల్లలను పుట్టనిద్దాం బ్రతకనిద్దాం

## జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారిడాక్టర్ శారదా బాయి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. అంతర్జాతీయ




బాలికల దినోత్సవ సందర్భంగా ఈరోజు వైద్య సిబ్బంది, ఆర్ ఆర్ నర్సింగ్ విద్యార్థులతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శారదాబాయి సమావేశం ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించడం జరిగింది .

ఈ సందర్భంగా డాక్టర్ శారదాబాయి మాట్లాడుతూ ఆడపిల్లలను బ్రతకనిద్దాం, ఎదగనిద్దాం , చదవనిద్దాం,

బాలికల హక్కులలో పెట్టుబడులు పెడదాం ,

మగ బిడ్డ, ఆడ బిడ్డని తేడా లేకుండా ప్రజలను చైతన్య పరిచే బాధ్యత వైద్య సిబ్బంది మీద ఉంది అన్నారు .

బాలికలకు వారి హక్కుల గురించి వారి చట్టాల




గురించి ఆరోగ్య విద్య అందించాలన్నారు .

ఆడబిడ్డ సమాజానికి ఎంతో అవసరమని అటువంటి ఆడబిడ్డను సమానంగా తల్లిదండ్రులు చూడాలని ఉన్నత చదువులు చదివించాలని కోరారు .

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల విద్యార్థులకు ఆడపిల్లను బతకనిద్దాం అనే నినాదం మీద ఫిలిం షో కాంపిటీషన్ నిర్వహించడం జరిగిందని, మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి విద్యార్థుల టీములకు రేపు పిజిఆర్ఎస్ భవనంలో గౌరవనీయులు జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ రాజకుమారి గనియ చేతుల మీదుగా బహుమతులు విద్యార్థులకు అందజేస్తారని డిఎంహె ఓ డాక్టర్ శారదా బాయి తెలిపారు.

ఆడబిడ్డలకు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల కుటుంబాన్ని అర్థం చేసుకోలేక కాన్పు సమయంలో కష్టాలు పడుతూ సంసార బాధ్యతలు తెలియకపోవడం ఆమె ని ం ్ణ య ం ం య ం ం తీసుకోలేకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు .

సమాజంలో ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుందని వాటిని పెంపొందించవలసిన బాధ్యత ప్రతి పౌరుని మీద ఉందని తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు ఆడపిల్ల లేదా మగ బిడ్డ అని స్కానింగ్ సెంటర్ లోకి వెళ్లి అడగకూడద నీ, అడిగినటువంటి వారికి లింగ నిర్ధారణ చెప్పిన వైద్యులకు పిసిపి ఎన్డిటి 1994 చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ ఓ లలిత, సూపరిండెంట్ డాక్టర్ చిట్టిబాబు , ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జగదీశ్ చంద్రారెడ్డి, డాక్టర్ కాంతారావు నాయక్, డెమో మల్లేపల్లి పామన్న, వైద్యులు ఆర్ఆర్ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు.

- జిల్లా వ్యాప్తంగా రహ్‌వీర్ పథకంపై విస్తృతంగా అవగాహన కల్పించాలి.
- జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలని జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు, ఆయా సబ్ డివిజన్ల పోలీస్ అధికారుల సూచనలతో జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన కూడళ్లు, పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థల్లో సంబంధిత పోలీస్ అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, రహ్‌వీర్ పథకంపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, యువత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకుని బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని



తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులకు సకాలంలో సహాయం అందించి, వారి ప్రాణాలను కాపాడేందుకు ఆసుపత్రికి చేసిన ఒక్కో రహవీర్ కు 25,000/నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం అందించే అవకాశం ఉంది. కావున అత్యవసర సమయంలో రోడ్డు ప్రమాదం నుండి బాధితులకు సహాయం చేయడానికి భయపడకుండా, వెంటనే సంబంధిత అత్యవసర సేవలకు సమాచారం అందించాలని తెలిపారు.

అలాగే ప్రతి ఒక్కరూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని, కావున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు తాము రోడ్డు భద్రతా నియమాలను పాటించడంతో పాటు, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. "ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం -- రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం -- ప్రాణాలను కాపాడుదాం".

# టేకు కేసులో కొత్త కథ!

- సస్పెన్షన్‌కు గురైన సిబ్బందికి అదే రేంజ్‌లో మళ్లీ పోస్టింగ్
- అనుమానితుల విచారణతో తెరపైకి కొత్త సందేహాలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 11: టేకు కలప వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. గతంలో సస్పెన్షన్‌కు గురైన అటవీశాఖ కింది స్థాయి సిబ్బందిలో ఇద్దరికి తిరిగి అదే వెలుగోడు రేంజ్ పరిధిలో పోస్టింగ్ ఇవ్వడం, తాజాగా టేకు చెట్లు నరికినట్లు అనుమానిస్తున్న వ్యక్తులను విచారణకు పిలవడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. సస్పెన్షన్ అనంతరం తిరిగి పోస్టింగ్ ఇవ్వడం నుంచి కొత్తగా అనుమానితుల విచారణ చేపట్టడం వరకు చోటుచేసుకుంటున్న పరిణామాలపై స్థానికంగా చర్చ సాగుతోంది. ఈ క్రమంలో వ్యవహారం సినిమా కథను తలపిస్తోందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అయితే, ఈ పరిణామాల వెనుక ఉద్దేశాలను నిర్ధారించే ఆధారాలు ప్రస్తుతం వెల్లడికాలేదు.




సుమారు 15 రోజుల క్రితం ఇద్దరు సిబ్బందికి తిరిగి అదే రేంజ్‌లో పోస్టింగ్ ఇచ్చినట్లు సమాచారం. గతంలో జరిగిన టేకు కలప వ్యవహారంపై శాఖాపరమైన విచారణ పూర్తయిందా? సిబ్బందిపై వచ్చిన ఆరోపణల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నారు? తిరిగి అదే ప్రాంతంలో పోస్టింగ్ ఇవ్వడానికి ఉన్న ప్రాతిపదిక ఏమిటి? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు, బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామానికి చెందిన ఓ యువకుడిని తాజాగా విచారణకు తీసుకెళ్లడం చర్చకు దారితీసింది. గతంలో జరిగిన కలప వ్యవహారంలో తమపై వచ్చిన ఆరోపణల నుంచి బయటపడేందుకు కొత్తగా అనుమానితులపై దృష్టి సారిస్తున్నారా? అన్న సందేహాలు కొందరు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈ అనుమానాలకు నిర్ధారిత ఆధారాలు లేవు. విచారణలో యువకుడి పాత్ర ఏమిటి? గతంలో జరిగిన కలప రవాణా వ్యవహారంతో ప్రస్తుత విచారణకు సంబంధం ఉందా? అన్నది తేలాల్సి ఉంది. అనుమానితులపై విచారణ జరపడం ఒక అంశమైతే, గతంలో సస్పెన్షన్‌కు గురైన సిబ్బందికి తిరిగి అదే రేంజ్‌లో పోస్టింగ్ ఇవ్వడం మరో అంశంగా మారింది. ఈ రెండు పరిణామాలపై అటవీశాఖ ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వడంతో పాటు, విచారణ నిష్పక్షపాతంగా సాగుతున్నట్లు నిర్ధారించాల్సిన అవసరం ఉంది. సంబంధిత రికార్డులు, శాఖాపరమైన నిర్ణయాలు, విచారణ వివరాల ఆధారంగా వాస్తవాలను వెల్లడిస్తేనే ఈ వ్యవహారంపై నెలకొన్న సందేహాలకు తెరపడనుంది.

### అరెస్టులతో,నిర్బంధాలతో ఉద్యమాలను

# అణచివేయాలని చూస్తే పతనం తప్పదు :సిపిఎం.

**సీఈసి జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి సిపిఎం.**
**నిరసన తెలిపేందుకు వెళ్లిన నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం దుర్మార్గం, వారిని వెంటనే విడుదల చేయాలి.**




పల్లె వెలుగు నంద్యాల రూరల్. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించి ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధికారం వచ్చేలాగున ఈసీ ని అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడిన సిఇసి జ్ఞానేశ్ కుమార్ ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేపడుతున్న వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు కాక్రోచ్ జనతా పార్టీ లతోపాటు ఇండియా బ్లాక్ లో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు జంతర్మంతర్ దగ్గర ఆందోళన నేపథ్యంలో అదేవిధంగా రాష్ట్రంలో చలో లోక్భవన్ పిలుపు లో భాగంగా ఆందోళన చేసేందుకు సిద్ధపడుతున్న నాయకులను కార్యకర్తలను కార్యాలయాలలోకి చొరబడి కరకశంగా దుర్మార్గంగా అరెస్టు చేసి తీసుకు వెళ్లడం చాలా దుర్మార్గమన్నారు. రాజ్యాంగానికి తూర్పు పొడిచే విధంగా పరిపాలన ఉందని మాట్లాడే హక్కు నిరసన చేసే హక్కును కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం పట్టణ కార్యదర్శి డి. లక్ష్మణ్, కార్యదర్శివర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం లు అన్నారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమీషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని,ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని,ఓటర్ల జాబితా నుండి అన్యాయంగా తొలగించిన వారందరికీ ఓటు హక్కును పునరుద్ధరించాలని,ఈసీఐ నియామకంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉండాలని,ప్రజాతంత్ర పద్దతిలో స్వతంత్రంగా పనిచేయాలని డిమాండ్ చేస్తూ, దేశవ్యాప్తంగా ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తుందని ముఖ్యంగా ఇటీవల ఇండియన్ ఎక్స్ప్రెస్ లో వచ్చిన కథనం యావత్ భారతదేశాన్ని కుదిపేసిందని తెలిపారు . ముఖ్యంగా దేశవ్యాప్తంగా 13 కోట్ల 80 లక్షలకు పైగా ఓటర్లను తొలగించడం అంటే సామాన్య విషయం కాదని దీంట్లో బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తూ బిజెపికి వ్యతిరేకమైన ఓట్లను ముఖ్యంగా ముస్లిం, క్రిస్టియన్,అదేవిధంగా ఇతర ప్రతిపక్ష పార్టీల కు చెందిన కార్యకర్తల ఓట్లను తొలగించడంలో ప్రధాన పాత్ర సిఇసి జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వివరించడం వలన జరిగిందని, పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలలో బిజెపికి సహకరించి అధికారంలోకి వచ్చేందుకు అనేక కుట్రలను సిఇసి జ్ఞానేశ్ కుమార్ కుట్రపడి ఏకపక్ష నిర్ణయాలతో బిజెపికి అధికారం రావడం కోసం కృషి చేయడం జరిగిందని తెలిపారు . వెంటనే సిఇసి జ్ఞానేశ్ కుమార్ ను తొలగించి ప్రజాస్వామ్య బద్ధంగా తొలగించిన ఓటర్లందరినీ యధావిధిగా కొనసాగించాలని, ఇప్పటికైనా రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పనిచేసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈసీ లో ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ను తొలగించి, కఠిన చర్యలు తీసుకునేంతవరకు దేశవ్యాప్త ఉద్యమానికి ప్రతిపక్ష, వామపక్ష పార్టీలు, జెన్ జి లు శ్రీకారం చుట్టాయని అన్నారు. అక్టోబర్ 10న విద్యార్థి,యువజన సంఘాల, కాక్రోచ్ జనతా పార్టీల ఆధ్వర్యంలో చేపట్టే శాంతియుత నిరసన కు బిజెపి ప్రభుత్వం వణికిపోయి ఎక్కడికి ఎక్కడ 250 పైగా రైళ్లను నాలుగు కిలోమీటర్ల మేర ఇంటర్నెట్ చేయవలెను నిలిపివేయడం దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ఎమర్జెన్సీని తలపించే విధంగా బిజెపి పాలన కొనసాగుతుందని, ఉద్యమాన్ని అణచివేసేందుకు జ్ఞానేశ్ కుమార్ ను కాపాడుకునేందుకు ఓట్లు చోరీ చేసి అధికారం ని కైవసం చేసుకున్నామని భయం ఉన్నందువలనే దేశవ్యాప్తంగా ఉన్న జెన్ జి లను అరెస్టు చేయడం చాలా దుర్మార్గమని అన్నారు . అరెస్టు చేసిన నాయకులను కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని నిరసన తెలిపేందుకు మాట్లాడేందుకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు అన్నారు.

# పనులు లేక తెలంగాణకు వలస వెళ్లిన గనేకల్లు గ్రామస్తులు!

- ఎల్‌నినో ప్రభావంతో పంటలు దెబ్బతిన్నాయి.. ఉపాధి లేక వలస బాట పట్టారు.
- ఆదోని మండలం--2ను కరువు మండలంగా ప్రకటించాలి: సీఐటీయూ మండల కార్యదర్శి బి. వీరారెడ్డి





ఆదోని (పల్లె వెలుగు): వర్షాభావ పరిస్థితులు, పంటలు సరిగా పండకపోవడం, గ్రామాల్లో ఉపాధి పనులు లేకపోవడంతో ఆదోని మండలం--2 పరిధిలోని గనేకల్లు గ్రామస్తులు వలస బాట పట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం సుమారు 50 కుటుంబాలకు చెందిన వారు తెలంగాణ రాష్ట్రానికి వలస వెళ్లినట్లు సీఐటీయూ మండల కార్యదర్శి బి. వీరారెడ్డి తెలిపారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో రైతులు పంటలు సాగు చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలు ఆశించిన స్థాయిలో పండకపోవడంతో వ్యవసాయ కూలీలకు సైతం పనులు దొరకని పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. దీంతో గ్రామాల్లో జీవనోపాధి కష్టమై కుటుంబాలతో సహా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో గుర్తించాలని వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఆదోని మండలం--2ను కరువు మండలంగా ప్రకటించి, నష్టపోయిన రైతులకు తగిన సహాయం అందించాలని కోరారు. ఉపాధి కోల్పోయిన వ్యవసాయ కూలీలకు గ్రామాల్లోనే పని కల్పించి, వలసలను నివారించేందుకు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సమష్టి కృషి చేయాలి.

**బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై టీడీపీ సమావేశం.**




ఆదోని (పల్లె వెలుగు): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే దిశగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని టీడీపీ సీనియర్ నాయకుడు కొంకా ఉమాపతి నాయుడు పిలుపునిచ్చారు. ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు ఆదోని టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేయడం, బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అంశంపై ప్రధానంగా చర్చించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో నిరంతరం మమేకమవుతూ, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఉమాపతి నాయుడు సూచించారు. ఎన్నికల్లో సమన్వయంతో పనిచేస్తూ, పార్టీ నిర్దేశించిన కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.

**బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి**

స్థానిక సంస్థల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించే విషయంలో 34 శాతం రిజర్వేషన్ల అంశం ప్రాధాన్యతను నాయకులు చర్చించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సమన్వయంతో పనిచేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని పేర్కొన్నారు. సమావేశంలో స్థానిక ఎన్నికలకు సంబంధించిన కార్యాచరణపై నాయకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, క్లస్టర్, యూనిట్ సభ్యులు, బూత్ కన్వీనర్లు, వివిధ కమిటీల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆస్తి వివరాలు వెల్లడిస్తేనే ప్రమోషన్.

**తమిళనాడు ప్రభుత్వం కీలక ప్రకటన..**




పల్లె వెలుగు తమిళనాడు. ఆస్తి వివరాలను సమర్పించే ప్రభుత్వ ఉద్యోగులకే పదోన్నతి జాబితాలో చోటు ఉంటుందని తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ తమ స్థిర, చరాస్తులు, పొదుపు, అప్పులు వంటి అన్ని వివరాలను ఈనెల 31లోగా రాష్ట్ర ప్రభుత్వ 'ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ అండ్ హ్యూమన్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయికుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇతరుల పేరుతో ఆస్తులు కొనుగోలు చేసిన వివరాలు కూడా వెల్లడించాలని, ఆస్తి వివరాలు సమర్పించని ఉద్యోగులను పదోన్నతి జాబితాల్లో చేర్చకూడదని ఆదేశాలు జారీచేశారు.

# నంద్యాల వైసీపీ నేతలకు కీలక పదవులు.

**మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే సహకారంతో వైసీపీ నాయకులకు కీలక పదవులు లభించాయి.

వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మల్లికార్జున రెడ్డి, వైసీపీ నంద్యాల జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా బిమిరెడ్డి భాస్కర్ రెడ్డి నియమితులయ్యారు.

ఈ సందర్భంగా తమకు పార్టీ పదవులు కల్పించినందుకు సహకరించిన మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డిని నేడు కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తమపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి. రాజశేఖర్ రెడ్డి, జీవీ సుబ్బారెడ్డి, హుసేని, వరప్రసాద్, వెంకీ, బసవ, తరుణ్ కుమార్ రెడ్డి, హుస్సేన్, బాలిస్వరయ్య,కిరణ్, వై. నరసింహయ్య తదితరులు పాల్గొన్నారు

### పబ్లిక్ టాయిలెట్స్ వర్కర్స్ సమస్యలు

# పరిష్కరించాలి-ఏఐటీయూసీ.

**పబ్లిక్ టాయిలెట్స్ వర్కర్స్ కు కనీస వేతనం అమలు చేయకపోతే ఉద్యమం తప్పదు.**
**ఏఐటీయూసీ నంద్యాల సిటీ అధ్యక్ష,కార్యదర్శులు డి. శ్రీనివాసులు, ధనుంజయ్.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. పబ్లిక్ టాయిలెట్ వర్కర్స్ కు కనీస వేతనం 16,500



ఇవ్వాలని,పని భారం ఒత్తిడి తగ్గించాలని,పబ్లిక్ టాయిలెట్ వర్కర్స్ ను తీసివేయకుండా ఎవరి స్థానంలో వారినే కొనసాగించాలని,జీతాలు ఐదు నుండి పదో తేదీ లోపు ఇవ్వాలని,పబ్లిక్ టాయిలెట్స్ క్లీన్ చేయడానికి కావాల్సిన సామాగ్రిని అందజేయాలని, గత రెండు నెలల నుండి పెండింగ్ లో ఉన్నటువంటి పబ్లిక్ టాయిలెట్ వర్కర్స్ జీతాలను తక్షణమే చెల్లించాలని ఈరోజు స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగినటువంటి పబ్లిక్ టాయిలెట్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఏఐటియుసి నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు ధనుంజయ్, పబ్లిక్ టాయిలెట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఈశ్వరమ్మ సుబ్బమ్మ,రాధ లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ టాయిలెట్స్ వర్కర్స్ లక్ష్మి దేవి, కాశమ్మ,సరోజమ్మ, లక్ష్మదేవి, వెంకటమ్మ,సునీత, భరత్, పెంచలమ్మా,నాగమద్దమ్మ, పెంచలమ్మా,నరసమ్మ,దేవి తదితరులు పాల్గొన్నారు.

# యాగంటిలో ఏపీ ఈ ఆర్ సి చైర్మన్ ప్రత్యేక పూజలు





బనగానపల్లె , అక్టోబర్ 11, పల్లెవెలుగు మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామిలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఏపీఈఆర్సీ) చైర్మన్ పి.వెంకట రమణ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆదివారం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చిన ఏపీ ఈ ఆర్ సి చైర్మన్ వెంకటరమణారెడ్డికి ఆలయ పూజారులు సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఉమామహేశ్వరులకు, నందీశ్వరునికి చైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్మన్ బండి మౌళేశ్వర రెడ్డి ఏపీఈఆర్సీ చైర్మన్ వెంకటరమణారెడ్డికి ఆలయం మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు, స్వామివారి శేషవస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి, ఆలయ ఈఓ పాండురంగా రెడ్డి, విద్యుత్ శాఖ సిబ్బంది, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యాగంటి దేవస్థానానికి భక్తుల విరాళం



బనగానపల్లె , అక్టోబర్ 11 మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి శ్రీఉమామహేశ్వర స్వామి దేవస్థానానికి హైదరాబాద్ పట్టణానికి చెందిన చంద్ర బసవయ్య,వారి కుటుంబసభ్యులు రూ.10,116 లు ఆలయ ఈఓ పాండురంగా రెడ్డి , చైర్మన్ బండి మౌలీశ్వర రెడ్డి లకు అందజేశారు.దాతకు ప్రత్యేక పూజలు జరిపించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 26వ రోజుకు చేరిన వీఆర్ఏల నిరవధిక సమ్మె

బనగానపల్లె, అక్టోబర్ 11, పల్లెవెలుగు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని




వీఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె 26వ రోజుకు చేరుకుంది ఆదివారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా వీఆర్ఏలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 26వ రోజుకు చేరుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ వీఆర్ఏ సంఘా ల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు మండల గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) చేపట్టిన నిరవధిక సమ్మె 26వ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వీఆర్ఏలు సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తరహాలో వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని,వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలన్నారు.నామినీ వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని,60 ఏళ్లు పైబడిన వీఆర్ఏల కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశం కల్పించాలని కోరారు. మా డిమాండ్లు నెరవేరే వరకు మా పోరాటం ఆగదని, వీఆర్ఏల న్యాయమైన హక్కులను సాధించుకునే వరకు ఐక్యంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏ సంఘం నాయకులు కె .హరిబాబు,తలారి శ్రీనివాసులు,టి.సుదాకర్,టి.గోపాల్,మధు, చెన్నప్ప ,శేషు ,వీఆర్ఏలు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నకు విరాళం



బనగానపల్లె, అక్టోబర్ 11,పల్లెవెలుగు మండలం లోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు నంద్యాల జిల్లా, బనగానపల్లి మండలం, రామక్రిష్ణాపురం గ్రామ వాస్తవ్యులు ఆవుల మధు వారి ధర్మపత్ని లక్ష్మీదేవి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 25,116/- రూ" చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందచేశారు.

# అవుకు కన్యకాపరమేశ్వరి దేవి

## శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

బనగానపల్లె, అక్టోబర్ 11,పల్లెవెలుగు దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని అవుకు



పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ఈ నెల 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్న శరన్నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అవుకు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు అందజేశారు. రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి , వారి సతీమణి శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి అందుబాటులో లేని కారణంగా, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీ టంగుటూరు శీనయ్య కు , మంత్రి గారి వ్యక్తిగత కార్యదర్శి శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా అవుకు పట్టణ శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శరన్నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

అమరావతి : విజయవంతంగా ముగిసిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ 3 రోజుల స్పెయిన్ పర్యటన..! సెవిల్లెలో జరిగిన 'టూరిజం ఇన్నోవేషన్ సమ్మిట్-2026'లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్. ఆంధ్రప్రదేశ్ పర్యాటకరంగానికి గ్లోబల్ గుర్తింపు లభించేలా మంత్రి దుర్గేష్ ప్రత్యేక కృషి.

# దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే అడ్డుకుంటాం.

**ప్రైవేట్ విద్యాసంస్థలకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు హెచ్చరిక.**

కర్నూలు (పల్లె వెలుగు): రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవుల్లో పాఠశాలలు, కళాశాలలు నిర్వహిస్తే అడ్డుకుంటామని ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు హెచ్చరించారు. ప్రత్యేక తరగతుల పేరుతో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను తరగతులకు పిలిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

కర్నూలు నగరంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి రామకృష్ణ, నగర కార్యదర్శి ఆర్యన్‌తో పాటు పృథ్వి, సందీప్, గణేష్ మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యార్థులకు దసరా సెలవులు అమలు చేయాలని, సెలవుల్లోనూ ప్రత్యేక తరగతుల పేరుతో విద్యార్థులను పాఠశాలలు, కళాశాలలకు రప్పించడం తగదని పేర్కొన్నారు.




### విద్యార్థులపై ఒత్తిడి పెంచొద్దు

సెలవుల్లో కూడా తరగతులు నిర్వహించడం వల్ల విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెరుగుతుందని, వారి మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు విశ్రాంతి కూడా అవసరమని తెలిపారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తూ సెలవుల్లో తరగతులు నిర్వహించే విద్యాసంస్థలను గుర్తించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల సెలవుల హక్కును కాపాడేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు విజ్ఞప్తి చేశారు.

# ఆదర్శ పాఠశాలలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియట్ ప్రవేశాలు ప్రారంభం...

**ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు.**

రుద్రవరం.పల్లె వెలుగు : చదువును మధ్యలో నిలిపివేసిన వారికి, 10 వ తరగతి ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేయాలనుకునే వారికి రుద్రవరం ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల ఒక మంచి అవకాశాన్ని కల్పిస్తోంది. పాఠశాలలో ఓపెన్ టెన్త్ (10వ తరగతి), ఓపెన్ ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించేందుకు ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుత వివిధ కారణాల వల్ల రెగ్యులర్ విద్యను



కొనసాగించలేకపోయిన యువతీ యువకులు, ఉద్యోగులు, గృహిణులు, అలాగే తమ విద్యను తిరిగి కొనసాగించాలనుకునే వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అక్టోబర్ 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చదువుకు వయస్సు, ఆర్థిక పరిస్థితులు లేదా ఇతర సమస్యలు అడ్డంకులు కాకూడదని, ప్రతి ఒక్కరూ విద్యావంతులై తమ భవిష్యత్ ను మెరుగుపరచుకోవాలనే లక్ష్యంతో ఓపెన్ విద్య ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. విద్యను మధ్యలో ఆపివేసిన వారు తిరిగి చదువును కొనసాగించి, తమ విద్యార్హతలను పెంపొందించుకోవడానికి ఇది మంచి అవకాశమని తెలిపారు. ప్రవేశ వివరాల కోసం సంప్రదించాల్సిన సెల్ నంబర్స్ ప్రిన్సిపాల్ 9849215838 నిర్మల ఆఫీసు 90525 77016 ఆసక్తి ఉన్న అభ్యర్థులు ప్రవేశ అర్హతలు, దరఖాస్తు విధానం, అవసరమైన ధ్రువపత్రాలు, ఫీజు వివరాలు, చివరి తేదీ తదితర సమాచారం కోసం పై ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు అన్నారు.

# వైస్సార్సీపీ జిల్లా మాజీ ఎమ్మెల్యే లు, ఇంచార్జిలు ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశం నకు హాజరు అయిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె, అక్టోబర్ 11,పల్లెవెలుగు నంద్యాల మాజీ ఎమ్మెల్యేలు, ఇంచార్జీలు,ప్రజా ప్రతినిధులతో



జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు కాటసాని రామ భూపాల్ రెడ్డి స్వగృహం నందు నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు,నంద్యాల జిల్లా నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరైన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా వైఎస్ఆర్సీపీ స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యం... ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ భూమన కరుణాకర్ రెడ్డి ,రాష్ట్ర వైఎస్సార్సీపీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ చల్లా మధుసూదన్ రెడ్డి

స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, నాయకులు, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై చర్చించిన వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యేలు, ఇంచార్జీలు, ముఖ్య నాయకులు... ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి , నంద్యాల మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి , ఎమ్మెల్సీ ఇషాక్ భాష , నియోజకవర్గ ఇంచార్జిలు శిల్ప చక్రపాణి రెడ్డి , దారా సుధీర్ , వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి ,మాజీ మేయర్ బి వై రామయ్య గా తదితరులు పాల్గొన్నారు

# మహానందిలో ప్రారంభమైన దసరా ఉత్సవాలు

మహానంది, పల్లె వెలుగు మహానంది క్షేత్రంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభయ్యాయి. ఆదివారం తెల్లవారుజామున శ్రీ కామేశ్వరీ అమ్మవారికి విశేషద్రవ్య అభిషేకం, నవరాత్రి అర్చన కార్యక్రమాలు వేద పండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి దంపతులు, ఈవో శ్రీనివాసరెడ్డి లచే వేద పండితులు నవరాత్రి యాగశాలలో గోపూజ, యాగశాల ప్రవేశం,గణపతి పూజ, పుణ్యాహవాచనం,









అనుజ్ఞ,దీక్షాధారణ,ఋత్విక్వరుణ,అఖండ దీప స్థాపన, అగ్ని ప్రతిష్టాపన,నవదుర్గ స్థాపనతో ప్రారంభించారు. అనంతరం పండితులు దాతలచే హోమాలు, పూజలు నిర్వహించారు. శ్రీ కామేశ్వరి అమ్మవారును శైలపుత్రి దుర్గగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

# టంగుటూరులో ఘనంగా శ్రీ పెద్దమ్మతల్లి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

- అక్టోబర్ 11 నుంచి 20 వరకు ప్రత్యేక పూజలు
- ప్రతిరోజూ ప్రసాదం, రాత్రి అల్పాహార వితరణ

బనగానపల్లె అక్టోబర్ 11, పల్లెవెలుగు మండలంలోని టంగుటూరు గ్రామ పొలిమేరలో కొలువై ఉన్న శ్రీ పెద్దమ్మతల్లి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఈ నెల 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. అమ్మవారి ఆశీస్సులు భక్తులందరికీ లభించాలనే సంకల్పంతో పది రోజులపాటు ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించేలా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతిరోజూ పూజల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టనున్నారు. అలాగే రాత్రి వేళల్లో భక్తులకు



అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు.

దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం, ప్రత్యేక పూజల్లో పాల్గొనడం ద్వారా ఆధ్యాత్మిక ప్రశాంతతను పొందవచ్చని



నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు ఈ పవిత్ర ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరుతున్నారు. శ్రీ పెద్దమ్మతల్లి దేవస్థానంలో నిర్వహించనున్న ఈ శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు గ్రామ పెద్దలు, భక్తులు సహకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు. భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకుని, పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

- ముస్లిం మైనారిటీల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రత్యేక చొరవ
- ఆళ్లగడ్డ పట్టణ అభివృద్ధికి రూ.21 కోట్ల నిధులు. సమస్యల పరిష్కారానికి హామీ.





ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలో ముస్లిం మైనారిటీ సోదరుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గతంలో ఆళ్లగడ్డ పట్టణంలోని మసీదు సమీపంలో ఉన్న ఈద్గా, ఖబరస్తాన్‌ను సందర్శించిన సమయంలో సమాధుల వద్ద మట్టి కుంగిపోవడంతో మృతుల కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావడం జరిగింది.

ఈ సమస్యను పరిష్కరిస్తానని గతంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముస్లిం సోదరులకు హామీ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ఆమె తన సొంత నిధులతో మట్టి తోలించి అవసరమైన పనులు పూర్తి చేయించారు. ఇచ్చిన మాట ప్రకారం పనులు పూర్తి కావడంతో ముస్లిం సోదరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. మరోసారి అధికారులతో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. ఆళ్లగడ్డ పట్టణ అభివృద్ధికి రూ.21 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఈ నిధులతో పట్టణంలో అదేవిధంగా మసీదు కాంపౌండ్ వాల్ నిర్మాణం, అంతర్గత రహదారి ఏర్పాటు వంటి సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఇమామ్‌లకు అనుకూలమైన స్థలంలో నివాస కాలనీ ఏర్పాటు చేయాలన్న విజ్ఞప్తిపై ఇప్పటికే సంబంధిత అధికారులతో చర్చించినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉంటే ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఆళ్లగడ్డ పట్టణం, మండల పరిధిలోని మసీదులకు అవసరమైన కాంపౌండ్ వాల్స్ నిర్మాణం కోసం సుమారు రూ.2 కోట్ల నిధుల మంజూరుకు సంబంధించి సమాచారం అందిందని, దీనిపై రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ సహకారంతో ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని, జిల్లా స్థాయిలోనే అభివృద్ధిలో ఆళ్లగడ్డ ను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష, తాలూకా ప్రైవేట్ పాఠశాల సంఘం నాయకులు అమీర్ భాష, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# బృంగి వాహనంపై శ్రీశైల పుత్రిగా అమ్మవారి దర్శనం






మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజున భృంగి వాహనంపై శ్రీశైల పుత్రి దుర్గ అలంకారంలో గ్రామోత్సవం నిర్వహించారు. ఆదివారం సాయంకాలం అమ్మవారిని పల్లకిపై కొలువు తీర్చి ప్రత్యేక అలంకారాలు చేశారు. అనంతరం సహస్ర దీపాలంకరణ సేవ, ప్రత్యేక హారతులు ఇచ్చారు. అనంతరం అమ్మవారి పల్లకి ఉత్సవాన్ని ప్రారంభించి ఆలయ మాడవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం మహిళలతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించి నేడు ఉభయ దాతలకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి దంపతులు, ఈవో శ్రీనివాసరెడ్డి, ఏఈఓ మధు, ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

----------------------------------------



# పసుపు కుంకుమలు అందజేత



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం ఆర్‌ఎస్ గాజులపల్లె గ్రామంలో ఆడబిడ్డ పెళ్లికి జనసేన పార్టీ తరపున పసుపు కుంకుమలను అందజేశారు. ఆదివారం జనసేన పార్టీ నాయకులు నల్లబోతుల మల్లికార్జున పసుపు కుంకుమలను వధువుకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ..జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో,నిత్యం కుల, మత బేధాలకు అతీతంగా సేవ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు బోనాసి ప్రసాద్ ,అలగాని సురేష్ గౌడ్, వెంకటేష్,మని గౌడ్, శ్రీను, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# మేడం సుబ్బ లక్ష్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మేడం సుబ్బ లక్ష్మయ్య మరణవార్త తెలుసుకున్న మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మేడం సుబ్బ లక్ష్మయ్య మృతికి సంబంధించిన వివరాలను తెలుసుకుని, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట వైసిపి నాయకులు దామోదర్ రెడ్డి విజయేశ్వర రెడ్డి, రసూల్ ఆజాద్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# మహానంది దేవస్థానానికి భృంగి వాహనం విరాళం

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో స్వామివార్ల ఉత్సవాల్లో వినియోగించే



భృంగి వాహనాన్ని విరాళంగా అందజేశారు. ఆదివారం హైదరాబాద్ కు చెందిన కుక్కల అమరేంద్ర,లక్ష్మీ ప్రభ కుటుంబ సభ్యులు ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, ఛైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డిలకు ఈ వాహనాన్ని అందజేశారు. టేకు కర్రతో వాహనాన్ని చేయించి, ఇత్తడి తొడుగు వేయించి భక్తితో స్వామివార్లకు సమర్పించారు. వాహనం విలువ రూ.3 లక్షలు ఉంటుందని తెలిపారు.

# ఓంకారంలో దసరా శరన్నవరాత్రులు ప్రారంభం





బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 11: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం దసరా శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాయి. ఆదివారం దేవి దసరా శరన్నవరాత్రుల సందర్భంగా వినాయకునికి, ఓంకార సిద్దేశ్వర స్వామి అమ్మవార్లకు అభిషేకం రాజరాజేశ్వరి అమ్మవారి అలంకారం అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. నవగ్రహ మండపరాధన మహా మంగళహారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాదం విచరణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ నాగప్రసాద్, చైర్మన్ అల్లే చెన్నారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు అర్చకులు భాస్కర శర్మ, సురేష్ శర్మ, భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. నవరాత్రుల సందర్భంగా బండి ఆత్మకూరు జనార్ధన స్వామి దేవాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. అంతకుముందు అమ్మవారిని ముందు నది నుండి కలశ స్థాపన గావించిన అనంతరం వీధుల గుండా ఖడ్గాలు స్తుతిస్తూ ఆలయంలో అమ్మవారిని కూర్చోబెట్టారు. అమ్మవారిని అందంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రసాద వితరణ గావించారు. త్రిపుర సుందరి దేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే జ్ఞానం చదువుతోపాటు చిన్న పిల్లలకు రక్షణ లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. గ్రామంలోని చౌడేశ్వరి ఆలయంలో కూడా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామాలలో నేటి నుండి పండుగ వాతావరణం నెలకొంది. నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులపాటు బండి ఆత్మకూరులో హరికథ కాలక్షేప కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు.

## శ్రీ చౌడేశ్వరి దేవస్థానంలో ప్రారంభమైన
# శరన్నవరాత్రి మహోత్సవాలు



బనగానపల్లె, అక్టోబర్ 11, పల్లెవెలుగు మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవం గా ప్రారంభం అయ్యాయి. ఆదివారం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మొదటి రోజు అమ్మవారు శైలపుత్రి అలంకరణలో భక్తుల భక్తుల పూజలు అందుకున్నారు. అనంతరం యాగశాలలో ఆలయ అర్చక వేద పండితులు గణపతి పూజ, పుణ్యాహవాచన, కలశస్థాపన,పంచామృతాభిషేకం పూజలు చేశారు. . సాయంత్రం ప్రకార రథోత్సవం నిర్వహించారు. భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ ఎన్. శ్రీనివాస రెడ్డి , ఆలయ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి , ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి పర్యవేక్షిన్నారు.

## రైతుల కోసం, మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తా

### మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్తపల్లి సురేంద్ర

దొర్నిపాడు అక్టోబర్ 11 పల్లె వెలుగు న్యూస్ అహర్నిశలు కష్టపడే రైతుల కొరకు



అదేవిధంగా ఆర్లగడ్డ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్గా ఆదివారందొర్నిపాడు మండలం భాగ్యనగరం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కొత్తపల్లి సురేంద్ర అన్నారు, ప్రమాణస్వీకారం అనంతరంఆయనమాట్లాడుతూ ఎమ్మెల్యే భూమాఅఖిలప్రియ ఆశీస్సులతో ఈ పదవి నాకు దక్కిందన్నారు, అందుకు ఆమెకుప్రత్యేకధన్యవాదములుతెలుపుతున్నానుఅన్నారు,ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి రైతు సోదరులకు అండగా నిలబడతానన్నారు సుమారు 20 సంవత్సరాల తర్వాతదొర్నిపాడు మండలానికి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పదవి రావడం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కృషి ఫలితమే అన్నారు,మండల ప్రజలు గర్వపడుతున్నారన్నారు టిడిపి నాయకులు కార్యకర్తలకు అదేవిధంగకూటమినాయకులకుప్రత్యేకధన్యవాదములుతెలుపుచున్నాను అన్నారు

## ప్రమాణ స్వీకారానికి భారీ
## సంఖ్యలో బయలుదేరిన జనసైనికులు





దొర్నిపాడు అక్టోబర్ 11 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడుమండలంలోని గ్రామ గ్రామము నుండి జనసైనికులు ఆదివారం ఆళ్లగడ్డలో నిర్వహించే మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి భారీ సంఖ్యలో బైకుల పై ర్యాలీ చేస్తూ తరలి వెళ్లారు జనసేన పార్టీ అభ్యర్థిని మైలేరి సురేఖ చైర్మన్గా అదేవిధంగా వైస్ చైర్మన్ గా దొర్నిపాడు మండలం భాగ్యనగరం గ్రామానికి చెందిన కొత్తపల్లి సురేంద్ర లో ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పిలుపుమేరకు టిడిపి, జనసేన, బిజెపి, కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామానికి చెందిన జనసేన టిడిపి నాయకులు భూపనపాటి శేఖర్, శీలయ్య, పగడాల ప్రతాప్ రమేష్ ల ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలవేసి బైకులపై ప్రమాణ స్వీకారానికి వీరి సారద్యంలో భారీగా జనసైనికులు పవన్ అభిమానులు తరలి వెళ్లారు

## దుర్గామాత విగ్రహాల నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : ఈ నెల 21న దుర్గామాత విగ్రహాల నిమజ్జనానికి



పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఆదివారం తుంగభద్ర నది వద్ద సంకల్‌బాగ్‌లోని దుర్గామాత ఘాట్‌ను పరిశీలించారు. గుర్రపు డెక్క తొలగింపు, పారిశుధ్య పనులు, మెటల్ రోడ్డు నిర్మాణం, జంగిల్ క్లియరెన్స్ పనులను వెంటనే చేపట్టాలని, క్రేన్లు, విద్యుత్ దీపాలు, వేదిక, తాగునీటి సరఫరా ఏర్పాట్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈలు పవన్ కుమార్ రెడ్డి, నరేష్, ఏఈ జనార్ధన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు
# కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### -ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ, ప్రతినిధి అక్టోబర్ 11 పల్లె వెలుగు బీసీల రాజకీయ సాధికారతకు, వారి సమగ్రాభివృద్ధికి తెలుగుదేశం పార్టీ మరియు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లతో టిక్కెట్లు కేటాయించి వారికి సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు. ఆదివారంనియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ముఖ్యమైన బీసీ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ.బీసీల రాజకీయ అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన చరిత్ర ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. 1987లో స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టి, 1995లో వాటిని 34 శాతానికి పెంచిన ఘనత ఎన్టీఆర్ ఆశయ సాధనలో భాగంగా టీడీపీదేనని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఉన్నప్పటికీ, బీసీలకు దక్కాల్సిన రాజకీయ హక్కులను మరియు ప్రాతినిధ్యాన్ని అందించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు గారు దృఢ సంకల్పంతో ఉన్నారని తెలిపారు.మరోవైపు, బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు దక్కకుండా వైఎస్సార్‌సీపీ నాయకులు తెరవెనుక చేస్తున్న కుట్రలను, వారి నిత్య విద్రోహ, బీసీ వ్యతిరేక వైఖరిని ఆమె తీవ్రంగా ఎండగట్టారు. ఎన్నికల్లో బీసీ వర్గాలకు అన్యాయం చేయాలని చూస్తున్న వైఎస్సార్‌సీపీ కుట్రలను ప్రజలందరూ గమనిస్తున్నారని, ఆ పార్టీకి బీసీల సంక్షేమంపై ఎప్పుడూ చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రముఖ బీసీ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీల రాజకీయ సాధికారతకు తమ పూర్తి మద్దతును ప్రకటించారు.

## మాజీ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో తెదేపా నుండి వైసీపీలో చేరిక

☛ మున్సిపాలిటీలో వైకాపా జెండా ఎగర వేస్తాం.

☛ మాజీ ప్రభుత్వ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి





ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11 పల్లె వెలుగు పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆళ్లగడ్డలో వైకాపా జెండా ఎగరవేస్తామని మాజీ శాసన మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.మాజీ శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పలువురు టిడిపిలో నుండి వైసీపీలో చేరారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి గుత్తి రంగయ్య యాదవ్ 13వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మల్లీశ్వరి, సంజీవ దంపతులు రాజు దూదేకుల గిరిబాబు కూరగాయల శ్రీను ఎల్లాలు సుధీర్ వారితోపాటు పలువురు వైకాపాలో చేరారు. ఈ సందర్భంగా గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో వైకాపా జెండా ఎగరవేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ ఎస్.వి జగన్మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కూలూరు నరసింహ రెడ్డి, డాక్టర్ శీలం సురేంద్ర నాథ్ రెడ్డి యాదవాడ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

● అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు ● భద్రపరిచిన ఎన్నికల సామగ్రి పరిశీలన ● సామగ్రి పంపిణీకి ముందస్తు చర్యలు ● ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో సమావేశం



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించి, సకాలంలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం ఎన్నికల సామగ్రి నిల్వ కేంద్రాన్ని పరిశీలించి, భద్రపరిచిన సామగ్రిని తనిఖీ చేశారు.ఎన్నికల సామగ్రిని భద్రంగా ఉంచడంతో పాటు సంబంధిత అధికారులకు సకాలంలో పంపిణీ చేసేందుకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని, పంపిణీ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఆర్వో వాజిద్, డిసిపి శబ్నం శాస్త్రీ, కార్యదర్శి నాగరాజు, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రం వద్ద ముమ్మర ఏర్పాట్లు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థకు సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో నిర్వహించనున్న నేపథ్యంలో నగర శివార్లలోని ది అథేనా స్కూల్ వద్ద అవసరమైన ఏర్పాట్లను ముమ్మరం చేయాలని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఆదివారం డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర, మున్సిపల్ అధికారులతో కలిసి అథేనా స్కూల్‌ను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ కేంద్రం, ఎన్నికల సామగ్రి పంపిణీ, పార్కింగ్, మరుగుదొడ్లు, రాకపోకలకు రహదారులు, మెటల్ రోడ్డు, జంగిల్ క్లియరెన్స్ తదితర ఏర్పాట్లను పరిశీలించి, అవసరమైన పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పార్కింగ్, బ్యాలెట్ బాక్సుల భద్రత, రాకపోకలు, బారికేడ్ల ఏర్పాట్లపై డీఎస్పీతో చర్చించారు.స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, ఎన్నికల సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రంలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, సీఐలు చంద్రబాబు నాయుడు, తేజోమూర్తి, డిసిపి శబ్నం శాస్త్రీ, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డీఈఈలు నరేష్, పవన్ కుమార్ రెడ్డి, శ్రీనివాసన్, ఏఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు నగరపాలకలో అర్జీల స్వీకరణ

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.నగరపాలక సంస్థకు చెందిన అన్ని విభాగాల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. కాలనీల్లో మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పరిశుభ్రత తదితర సమస్యలను ప్రజలు లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని సూచించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు రాలేని పౌరులు 7422992299 నంబర్‌కు కాల్ చేయడం లేదా వాట్సాప్ సందేశం ద్వారా తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చని కమిషనర్ సూచించారు.

# బీసీలకు వెన్నుపోటు పొడిచిన పార్టీ వైసీపీ

## చర్చకు సిద్ధమా.... సవాల్ విసిరిన, రెడ్డి సుబ్రహ్మణ్యం



రాజమహేంద్రవరం, అక్టోబర్ 11 పల్లె వెలుగు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై వైసీపీ నాయకుల విమర్శలను టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం తీవ్రంగా ఖండించారు. ఆదివారం రాజమహేంద్రవరంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీలకు రాజకీయ గుర్తింపు రిజర్వేషన్లు కల్పించిన చరిత్ర కేవలం టీడీపీకే దక్కుతుందన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసిన వైసీపీ నేతలు ఇప్పుడు ప్రాంతాలవారీగా సమావేశాలు పెట్టి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నాయకత్వంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించారని అనంతరం వాటిని 34 శాతానికి పెంచిన ఘనత టీడీపీదేనని రెడ్డి సుబ్రహ్మణ్యం గుర్తుచేశారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిందని న్యాయపోరాటం చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గతంలో బీసీలకు ఏం చేశారో ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు మీరేం చేశారు మేమేం చేశాము బహిరంగ చర్చకు రండి మేము సిద్ధం అంటూ వైసీపీకి సవాల్ విసిరారు. బీసీలకు ఏమీ చేయకుండా ఇప్పుడు కొందరు గ్రామసింహాల్లా మొరుగుతున్నారని ప్రజలకు వాస్తవాలు తెలుసునని ఘాటుగా వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు 50 శాతం పరిమితి నేపథ్యంలో బీసీలకు సాధ్యమైనంత న్యాయం చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రెడ్డి సుబ్రహ్మణ్యం వివరించారు. బీసీలకు మెరుగైన రాజకీయ ప్రాతినిధ్యం కోసం న్యాయపరమైన మార్గాలను పరిశీలిస్తోందన్నారు. బీసీ రక్షణ చట్టం ఆదరణ పథకం అమలుతో పాటు గీత కార్మికులకు మద్యం దుకాణాలు బార్లలో 10 శాతం రిజర్వేషన్ లైసెన్స్ ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తామన్నారు. వృత్తిలో ప్రమాదవశాత్తు మరణించే గీత కార్మికుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందిస్తామని తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే సర్దార్ గౌతు లచ్చన్న దొమ్మేటి వెంకటరెడ్డి కవయిత్రి మొల్లమ్మ వంటి బీసీ ప్రముఖులను గౌరవించే కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. బీసీల సంక్షేమంపై వాస్తవాలతో బహిరంగ చర్చకు రావాలని ఆయన పునరుద్ఘాటించారు

# 92 సార్లు రక్తదానం చేసిన డాక్టర్ బాదం బాలకృష్ణ

రాజమండ్రి, అక్టోబర్ 11పల్లె వెలుగు



రక్తదానం చేసి ఎందరో ప్రాణాల్ని కాపాడిన.. డాక్టర్ బాదం బాలకృష్ణ

రక్తదానం ద్వారా ప్రాణదాతలుగా నిలవాలని లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం 63వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక గుండువారి వీధిలోని గోదావరి కమ్యూనిటీ హాలులో లయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ గ్రంధి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ కేక్ కట్ చేశారు. ఒకరి రక్తదానం నలుగురికి ప్రాణదానం చేస్తుందని ప్లేట్ లెట్స్ వైట్ బ్లడ్ సెల్స్ ప్లాస్మా గురించి వివరించారు. 27వ ఏట స్నేహితుడికి రక్తం ఇచ్చి ప్రారంభించిన తాను ఇప్పటికి 92 సార్లు రక్తదానం చేశానని చెప్పారు. గత 25 ఏళ్లుగా కాకినాడలో శిబిరాలు నిర్వహిస్తున్నానని ఈసారి రాజమండ్రిలో చేయడం మరువలేని రోజన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రక్తదాన వారోత్సవం ద్వారా 886 యూనిట్ల రక్తం సేకరించామని రాజమండ్రి కాకినాడ యానాం అమలాపురంలో కలిపి మొత్తం 1100 యూనిట్ల లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. జేఎన్‌టీయూ ఆదిత్య శ్రీనివాస గైట్ కళాశాలల్లో శిబిరాలు నిర్వహించామని రామచంద్రపురం వీఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాలల్లో మరో 250 యూనిట్లు సేకరిస్తామని వివరించారు. ఈ శిబిరంలో 76 మంది రక్తదానం చేయగా 50వ సారి రక్తదానం చేసిన లయన్ కొయ్యాన కుమారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు లయన్ మాటూరి మంగతాయారు లయన్ బీవీఎన్ రెడ్డి రీజియన్ చైర్ పర్సన్ లయన్ ఏవీఎస్ సత్యనారాయణ మూర్తి బాబు సార్ లయన్ ముసునూరు వాణిశ్రీ లయన్ ఎం రవికుమార్ ఎంఎన్‌వీ కిరణ్ కుమార్ లయన్ పీ రాజేష్ లయన్ సలాది శ్రీనివాసరావు లయన్ ఇందీవర శ్యాం లయన్ కొయ్యాన కుమారి లయన్ మన్యం జ్యోతి లయన్ గ్రంధి లక్ష్మీ వసంత కుమారి లయన్ అల్లాడ కవిత లయన్ బొలిశెట్టి శ్రీదేవి రఫీక్ రాజా భేరి నాగేశ్వరరావు ఎంవీఆర్ గుప్త తదితరులు పాల్గొన్నారు

# గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ రేసులో హోరాహోరీ

### టిడిపిలో ఆసవహులలో తీవ్ర ఉత్కంఠ

గిద్దలూరు, అక్టోబర్ 11 పల్లె వెలుగు మార్కాపురం జిల్లా గిద్దలూరు నూతన మున్సిపాలిటీ ఇరవై ఎనిమిది వార్డులతో ఎన్నికలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో చైర్మన్ పదవి రిజర్వేషన్‌పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. రిజర్వేషన్ ఎవరికి అనుకూలిస్తుందనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తుతోంది. ముఖ్యంగా టీడీపీ కూటమి నుంచి వివిధ సామాజిక వర్గాలకు చెందిన నేతలు చైర్మన్ టికెట్ ఆశిస్తూ తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అధికారిక రిజర్వేషన్ ప్రకటన వెలువడితేనే గిద్దలూరు రాజకీయ సమీకరణాలు స్పష్టమవుతాయని ఆదివారం స్థానికంగా చర్చ జరిగింది. ఓసీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ ఖరారైతే రెడ్డి సామాజిక వర్గం నుంచి దప్పిలి కాశిరెడ్డి చైర్మన్ టికెట్ ఆశిస్తున్నారు. గిద్దలూరును తొంభై ఆరు సంవత్సరాలు పరిపాలించిన కుటుంబ నేపథ్యం ఆయనకు ఉంది.



అలాగే ఇదే వర్గం నుంచి ప్రముఖ వ్యాపారవేత్త పల్లె శ్రీనివాసరెడ్డి పేరు చైర్మన్ రేసులో వినిపిస్తోంది. రిజర్వేషన్ ప్రకటనతో సమీకరణాలు ఎలా మారుతాయోనని ఆయన వర్గం ఎదురుచూస్తోంది. ఓసీ రిజర్వేషన్ వస్తే మరొక నేత పేరు కూడా రేసులోకి వచ్చే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. మరోవైపు కాపు సామాజిక వర్గం నుంచి బలిజ సేవా సంఘం అధ్యక్షుడు కమతం శ్రీనివాసులు చైర్మన్ పదవిని ఆశిస్తున్నారు. ఇదే వర్గం నుంచి మాజీ సైనికుడు ప్రముఖ వ్యాపారవేత్త అయిన పసుపులేటి శ్రీనివాసులు పేరు కూడా రేసులో ఉంది. రిజర్వేషన్ ఖరారయ్యే వరకు వీరి అవకాశాలపై స్పష్టత రాదు. చైర్మన్ స్థానం బీసీ సామాజిక వర్గానికి కేటాయిస్తే ప్రముఖ వ్యాపారవేత్త నంది శ్రీనివాసులు ఈ పదవిని ఆశిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ ఖరారైతే ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మద్దతుతో ఆయన పేరు ప్రాధాన్యం సంతరించుకునే అవకాశం ఉంది. ఒకవేళ ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వ్ అయితే లొక్కు రమేష్ పేరు తెరపైకి వచ్చే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. అధికారిక ప్రకటన కోసం నేతలు ఆసక్తిగా వేచిచూస్తున్నారు

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
# రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శిగా,

- కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి,
- ఎమ్మిగనూరులోని తన నివాసంలో ఘనంగా సన్మానం,
- వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం..
- బుట్టా రేణుకమ్మ సహకారంతో రాష్ట్ర కార్యదర్శిగా నియామకం,,,,,
- శాలువా కప్పి, పుష్పమాలలు వేసి, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించిన,,,,,
- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,,,,,

ఎమ్మిగనూరు,పల్లె వెలుగు అక్టోబర్ 10 వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి గారిని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నియమించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుకమ్మ సహకారంతో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి నివాసంలో ఆయనను శాలువా కప్పి, పుష్పమాలలు వేసి, పుష్పగుచ్చాలు బజారి హాలహర్వి గ్రామపంచాయతీ నాయకులు



అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా ఉపాధ్యక్షులు కురువ రంగన్న , గ్రీవెన్స్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్. హజరత్ బిలాల్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు శాంతిరాజు , నందవరం మండల ప్రధాన కార్యదర్శి బోయ వెంకటేశులు , శ్రీనివాసులు రామలింగ స్వామి గట్టు జయరాముడు వెంకటస్వామి , ఎర్రన్న మాజీ విద్యా కమిటీ చైర్మన్ కాసిం వెంకటేష్ , నరసప్ప సోమేశ్ కాసిం చిన్నోడు తదితరులు పాల్గొని కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి కి శు భాకాంక్షలు తెలియజేశారు.బి

# నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరంలోని మునగలపాడు 15 ఎంఎల్‌డీ నీటి శుద్ధి కేంద్రంలో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పనుల నేపథ్యంలో సోమవారం పలు ప్రాంతాల్లో తాత్కాలికంగా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడునుందని కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. నగర ప్రజలు సహకరించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కర్నూలు నియోజకవర్గ పరిధిలో: వాణిజ్య నగర్, బాబా బృందావన్ నగర్, రాజీవ్ నగర్, శిల్పా లైన్, చంద్ బేకరీ లైన్, విద్యా మందిరం స్కూల్ లైన్, నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ లైన్. కల్లూరు పరిధిలో: ఆదిత్య నగర్, జయ సాయి విల్లాస్, రాధా నగర్, రేణుక నగర్, స్కంద హైబిస్కస్, లోటస్, బీసీ కాలనీ, లెప్రసీ కాలనీ, బోసిరెడ్డి కాలనీ, రాఘవేంద్ర నిలయం లైన్, సోమిశెట్టి కాలనీ, విష్ణు టౌన్‌షిప్, వసుంధర హోమ్స్, నాగేంద్ర నగర్, డబ్ల్యూఎస్ కాలనీ ఈఎల్ఎస్ఆర్, నిర్మల్ నగర్, డీ-మార్ట్ వెనుక ప్రాంతం, సుంకులమ్మ ఆలయం లైన్. కోడుమూరు నియోజకవర్గ పరిధిలో: విజయలక్ష్మి నగర్, సంతోష్ నగర్‌లో కొంత భాగం, రహమత్ నగర్, సమతా నగర్, ఉమర్ నగర్, బాబా ఆఫీసర్స్ కాలనీ, మారుతి రెసిడెన్సీ, మ్యాపుల్ హోమ్స్, మామిడాలపాడు, వసంత రెసిడెన్సీ, విజయ నగర్ కాలనీ, మసా మసీదు ప్రాంతం, కృష్ణారెడ్డి నగర్ ఈఎల్ఎస్ఆర్. సదరు ప్రాంతాల ప్రజలు అవసరమైన మేరకు ముందుగానే నీటిని నిల్వ చేసుకుని, నీటి సరఫరా పునరుద్ధరించే వరకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా అమ్మవారి శాలలో దేవి నవరాత్రి ఉత్సవాలు

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో





ఆదివారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు అమ్మవారిని శ్రీ రాజా రాజేశ్వరి దేవి అలంకారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు వేద పండితులు ఆధ్వర్యంలో కలిసస్థాపన, స్వస్తి పుణ్య వాచనము, గణపతి పూజ, నవగ్రహ మంటపారాధన నిర్వహించారు. అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మూల విరాట్ కు పంచామృత అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి కుటుంబంతో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ బాబు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది గంగుల ప్రభాకర్ రెడ్డి దంపతులను సన్మానించారు. ఈ ఉత్సంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ రాజ రాజేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. వైకాపా నాయకులు నరసింహారెడ్డి రంగేశ్వర్ రెడ్డి సుధాకర్ రెడ్డి రాజారెడ్డి వినోద్ కుమార్ మాడిశెట్టి శ్రీనివాసులు గంగుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కౌంటింగ్ కేంద్రం వద్ద ముమ్మర ఏర్పాట్లు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థకు సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో నిర్వహించనున్న నేపథ్యంలో నగర శివార్లలోని ది అథేనా స్కూల్ వద్ద అవసరమైన ఏర్పాట్లను ముమ్మరం చేయాలని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఆదివారం డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర, మున్సిపల్ అధికారులతో కలిసి అథేనా స్కూల్‌ను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ కేంద్రం, ఎన్నికల సామగ్రి పంపిణీ, పార్కింగ్, మరుగుదొడ్లు, రాకపోకలకు రహదారులు, మెటల్ రోడ్డు, జంగిల్ క్లియరెన్స్ తదితర ఏర్పాట్లను పరిశీలించి, అవసరమైన పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పార్కింగ్, బ్యాలెట్ బాక్సుల భద్రత, రాకపోకలు, బారికేడ్ల ఏర్పాట్లపై డీఎస్పీతో చర్చించారు.స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, ఎన్నికల సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రంలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, సీఐలు చంద్రబాబు నాయుడు, తేజోమూర్తి, డిసిపి శబ్నం శాస్త్రీ, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డీఈఈలు నరేష్, పవన్ కుమార్ రెడ్డి, శ్రీనివాసన్, ఏఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com